ఈనాడు
epaper.eenadu.net



# మెట్రో భద్రతకు ట్రాన్స్‌జెండర్లు

## 20 మంది నియామకం

మెట్రో రైలు భద్రతా విభాగంలో 20 మంది ట్రాన్స్‌జెండర్లను సంస్థ నియమించింది. ప్రత్యేక శిక్షణ పూర్తిచేసుకున్న వీరు ఎంపిక చేసిన స్టేషన్లలో సోమవారం నుంచి విధులు ప్రారంభించారు. వీరు జనరల్, మహిళలకు ప్రత్యేకంగా కేటాయించిన కోచ్‌లలో భద్రతా చర్యలు, ప్రయాణికులకు దిశానిర్దేశం, అవసరమైన సహాయానికి అందుబాటులో ఉంటారు. టికెట్ స్కానర్ కార్యకలాపాలు, స్ట్రీట్-లెవల్, కాన్‌కోర్స్ భద్రతను పర్యవేక్షిస్తారు. – ఈనాడు డిజిటల్, హైదరాబాద్

Date : 02/12/2025 EditionName : GREATER HYDERABAD PageNo :